క్లుప్తంగా

జ్ఞాపిక బహూకరణ



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి నీలకంఠేశ్వరాలయానికి ప్రముఖ చిత్రకారుడు చుక్క గోపాల్‌గౌడ్ సోమవారం జ్ఞాపికను అందించారు. పెయింటింగ్ వేసిన శివుడి చిత్రపటాన్ని గోపాల్‌గౌడ్, ఆలయ పూజారికి అందించారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి జ్ఞాపికను అందించినట్లు కళాకారుడు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, ఆలయ పూజారి సంగమేశ్వరప్ప, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, బీజేపీ నాయకులు బాలకిషన్, సిద్దుగౌడ్ ఉన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ



సదాశివనగర్(ఎల్లారెడ్డి): గణిత టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయి పోటీల్లో మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. పాఠశాలకు చెందిన భవిత్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరచగా ద్వితీయ బహుమతిని వర్షాశ్రీ, తృతీయ బహుమతిని కీర్తిలు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అధ్యాపకులు రాజశేఖర్ రావు, రాజేందర్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

'బేటీ బచావో బేటీ పడావో'



భిక్కనూరు: జంగంపల్లిలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జిల్లా మహిళా స్త్రీశిశు సంక్షేమ శాఖలోని మహిళ సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలతో పాటు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మహిళ సాధికారిత కో–ఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ బాలికలను అన్నిరంగాల్లో ఉన్నతులుగా నిలబెట్టాలన్నారు. యువతులు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని సూచించారు. ప్రతినిదులు శారద, తులసి, సౌందర్య పాఠశాల ప్రిన్సిపాల్ మణిదీప్తి తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపు

బాన్సువాడ రూరల్: రాజారాం దుబ్బలో సోమవారం సీఆర్పీ రవీందర్ ఆధ్వర్యంలో బడిబయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. సర్వేలో ఇద్దరు పిల్లలు బడిమానేసి పనులకు వెళ్తుండాన్ని గుర్తించారు. వారి తల్లిదండ్రులకు విద్యాహక్కు చట్టం గురించి వివరించి చదువు ప్రాముఖ్యతను తెలియజేశారు. దీంతో వారు పిల్లలను పాఠశాలకు పంపించడానికి అంగీకరించినట్లు రవీందర్ తెలిపారు.

రోడ్డు పనుల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలం కౌలాస్ కోటకు వెళ్లే మార్గంలో ఉన్న వాగుపై తాత్కాలికంగా జరుగుతున్న రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కౌలాస్ కోటపైన మొట్టమొదటి సారిగా జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా రోడ్డు పనులను పరిశీలించారు. కౌలాస్ కోట వారసులు అనితా సింగ్, నాయకులు అస్పత్‌వార్ వినోద్ ఉన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన జర్నలిస్టులు

బాన్సువాడ: తమ సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సోమవారం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు సంఘం నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగారాం మాట్లాడుతూ.. జర్నలిస్టులందరికి స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు సంఘం నేతలు మల్లేష్, సాయిరాజ్, గైని భూమేష్, శేఖర్, లక్ష్మణ్, అనంతరాములు ఉన్నారు.

అఖండ భజన

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామంలో వాసవీ కల్యాణ మండపంలో అఖండ భజన కార్యక్రమాన్ని సోమవారం వేకువజామున ప్రారంభించారు. ఆయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా 24 గంటల పాటు ఈ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ జీపీ సిద్ధరాములు తెలిపారు. అలాగే గ్రామంలో మాజీ సర్పంచ్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జగమంతా రామమయం


నర్వలో శ్రీరాముడి విగ్రహంతో ఊరేగింపు


మద్నూర్‌లో..


రాజంపేటలో..


భిక్కనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు


మద్నూర్‌లో దేవుళ్ల వేషధారణలో చిన్నారులు

అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా హిందువులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. మహిళలు తెల్లవారుజామున నుంచి ఇళ్ల ముందు సీతారాముల చిత్రాలు వచ్చేలా ముగ్గులు వేశారు. అలాగే పలు చోట్ల స్థానికంగా ఉన్న రామ మందిరంలోని ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు రాముడు, సీతమ్మ, హనుమాన్, తదితర దేవతల వేషధారణలతో ఆకట్టుకున్నారు. జైశ్రీరామ్ నినాదాలతో ఆలయాలు మార్మోగాయి. పలుచోట్ల భారీగా అన్నదానాలు చేశారు. చాలా మంది భక్తులు అయోధ్యలో జరిగే కార్యక్రమాన్ని టీవీలో వీక్షిస్తూ రోజంతా గడిపారు. – సాక్షి నెట్‌వర్క్


సింగితంలో పూజల్లో పాల్గొన్న దంపతులు


కేంరాజ్ కల్లాలిలో.. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు


కిష్టాపూర్‌లో.. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి


సదాశివనగర్‌లో కలశాలతో ఊరేగింపు..


పూజ చేస్తున్న బీజేపీ నేత వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి


రామారెడ్డి శ్రీరాముడి ఆలయంలో..


గాంధారి: గౌరారం రామాంజనేయ ఆలయంలో..


దోమకొండలో శ్రీరాముడి విగ్రహంతో శోభాయాత్ర


గోపాల్‌పేటలో సీతారాముల పల్లకీసేవ


జిల్లా కేంద్రంలో రాముడి విగ్రహంతో ఎమ్మెల్యే కేవీఆర్


బాన్సువాడ: కరసేవకులను సన్మానిస్తున్న హనుమాన్ ఆలయ కమిటీ


లక్ష్మణుడు, రాముడు, సీత, ఆంజనేయుల వేషధారణలో..


మద్నూర్‌లో నృత్యం చేస్తున్న మార్వాడీలు


భిక్కనూరులో.. పూజలు చేస్తున్న బీజేపీ నేతలు


ఎర్రాపహాడ్‌లో కార్యక్రమాన్ని వీక్షిస్తున్న భక్తులు


భిక్కనూరు: బిస్కెట్లతో రామ మందిరం


సీతారాముల చిత్రాలతో ముగ్గు


ఎల్లారెడ్డి రామాలయంలో లక్ష పుష్పార్చన చేస్తున్న మహిళలు


దేవునిపల్లిలో శోభాయాత్ర..


తాడ్వాయి: హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మద్నూర్‌లో శోభాయాత్ర..

లింగంపేట: కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలు

లింగంపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

నస్రుల్లాబాద్ రామాలయం వద్ద అన్నదానం

యోగా అసోసియేషన్ భవనంలో యాగం


ఎస్పీఆర్ స్కూల్‌లో రామ్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

రుద్రారంలో ..

విద్యానగర్ కాలనీలో పూజలు చేస్తున్న మహిళలు

దోమకొండ: శివరాంమందిర్‌లో భజనలు

మద్నూర్‌లో కరసేవకులకు సన్మానం ..


జిల్లా కేంద్రంలో సీతారాముల ముగ్గులు వేస్తున్న మహిళ, యువతి


కామారెడ్డిలోని అశోక్‌నగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న రామభక్తులు


మాచారెడ్డి: వీక్షిస్తున్న మహిళలు


ఉప్పర్‌పల్లిలో శోభాయాత్ర

సమాచారం..

■ నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ హేమచందర్ సోమవారం తెలిపారు. 2024లో ఇంటర్ పూర్తి చేసే వారు టెన్త్, ఇంటర్ ఫస్టియర్ సర్టిఫికేట్‌లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

■ దరఖాస్తుల ఆహ్వానం

తాడ్వాయి/పెద్దకొడప్‌గల్(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో, పెద్దకొడప్‌గల్ తెలంగాణ సాంఘిక గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్, లక్ష్మీబాయి, హెచ్‌ఎం నళిని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 23లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

కేపీఎల్ టోర్నీ విజేతగా మొగులాన్‌పల్లి జట్టు



బాన్సువాడ రూరల్: కొత్తాబాదిలో పక్షం రోజుల నుంచి నిర్వహిస్తున్న కేపీఎల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. టోర్నీలో మొగులాన్‌పల్లి ప్రభాకర్ జట్టు విజేతగా నిలువగా, హాజీపూర్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతకు కాంగ్రెస్ నాయకులు యలమంచలి శ్రీనివాస్ రూ.25వేలు నగదు బహుమతి అందించగా, రన్నరప్ జట్టుకు రూ.15వేలు అందించారు. గ్రామస్తుల సహకారంతో క్రీడాకారులకు కప్‌లతో పాటు మెడల్స్ బహూకరించారు.

ఉపాధి హామీ తనిఖీ బృందంతో సమావేశం

గాంధారి(ఎల్లారెడ్డి): ఉపాధి హామీ పనుల తనిఖీ బృందంతో సోమవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సతీష్ తెలిపారు. డీఆర్‌డీవో సాయన్న, విజిలెన్స్ అధికారులు, ఏపీవో హరిబాబుతో కలిసి పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షించినట్లు ఆయన తెలిపారు.


గాంధారిలో మాట్లాడుతున్న ఎంపీడీవో సతీష్

ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పద్దెనిమిదేళ్లు నిండిన యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 ఏళ్లు పూర్తయిన వారు ఆన్‌లైన్‌లో ఫారం–6 ద్వారా ఈ నెల 23లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు జయప్రకాష్, కృష్ణప్రసాద్, నాగనిక, గోదావరి, ప్రభాకర్, సిద్దురాజ్, గంగారెడ్డి, వసంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

పిట్లం(జుక్కల్): త్వరలో జరిగే పార్లమెంట్, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు పని చేయాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై పార్టీ నాయకులతో సోమవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ విడతల వారీగా సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. పిట్లం ఆర్టీసీ బస్టాండ్, ఆస్పత్రి భవనం, డిగ్రీ కళాశాల, ఉర్దూ మీడియం కళాశాల, క్రికెట్ స్టేడియం, మైనార్టీ ఫంక్షన్ హాల్ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. నాయకులు అడ్వొకేట్ రాంరెడ్డి, జంబిగే హన్మండ్లు, మోహన్‌రెడ్డి, బోడ్లరాజు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

స్వచ్ఛందంగా దుకాణాలు బంద్

కామారెడ్డి టౌన్: అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో వ్యాపార, వాణిజ్య దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ చేశారు. చాంబర్ ఆఫ్ కామ ర్స్, ఆయా సంఘాల అసోసియేషన్ల పిలుపు మేర కు వ్యాపారులు దుకాణాలను రోజంతా మూసి ఉంచారు. ఆలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో మూసి ఉన్న వ్యాపార దుకాణాలు